జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 19 | మార్చి | 2026 | పేజీలు : 4



# పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

- పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన
- తక్షణ స్పందనతో రంగంలోకి దిగిన మంత్రి
- రెవెన్యూ–ఫారెస్ట్, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో అడ్డంకుల నివారణకు ఆదేశాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసిన మంత్రి పెనుబల్లి మండలం లోని పులిగుండాల ప్రాజెక్టు పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పంటలు ఎండిపోతు న్నాయన్న రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ మంత్రి

మిగతా 2 లో...



# రూ.196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పొరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కార్పొరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రైయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ

మిగతా 2 లో...

2 లో..



## కనుమరుగవుతున్న
# పల్లె సిరి..
## రావి చెట్టును కాపాడుకుందాం!

- గ్రామ పంచాయతీల్లో రావి చెట్ల పెంపకం అనివార్యం – పర్యావరణ వేత్తల విన్నపం

ఒకప్పుడు పల్లెటూరి జీవనశైలికి, సంస్కృతికి రావి చెట్టు ఒక నిలువుటద్దం. గ్రామం నడిబొడ్డున, పంచాయతీ సెంటర్లలో విశాలంగా విస్తరించిన రావి చెట్టు నీడలో గ్రామ పెద్దలు కూర్చుని 'రచ్చబండ' కార్యక్రమాలు నిర్వహించేవారు. వివాదాల పరిష్కారానికైనా, ఊరి బాగోగుల చర్చకైనా ఆ చెట్టే వేదికయ్యేది. కానీ, మారుతున్న కాలంతో పాటు ఆధునికత పేరుతో పల్లెల్లో ఈ రావి చెట్లు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఇది పర్యావరణానికే కాకుండా మన ఆరోగ్యానికి కూడా పెద్ద ముప్పుగా పరిణమిస్తోంది.

ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి


## ఉద్యోగం రావడంలేదని బెంగతో
# యువతి ఆత్మహత్య...

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఉద్యోగం రావడం లేదని తీవ్ర మనస్థాపనతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తెల్లారుపల్లి గ్రామానికి చెందిన ఉన్నం భవాని (25) పీజీ వరకు చదువుకొని గత కొంతకాలంగా ఇంటి దగ్గరే ఉంటూ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతుంది.ఎటువంటి నోటిఫికేషన్ రాకపోవడం,ఉద్యోగం ఇక రాదేమోనని బెంగతో తీవ్ర మనస్తాపం చెంది మంగళవారం ఉదయం గడ్డి మందు సేవించింది.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించింది.వైద్యులు ఫలితం లేదని ఇంటికి తీసుకెళ్లమని సూచించారు.అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో 3 నెలల బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ

మిగతా 2 లో...

# 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి...)

నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షిం చాల్సి ఉంటుందని అన్నారు.నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు.కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసు కొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు.43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సిన ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో దార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు.విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు.

నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని అన్నారు.నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అధికంగా జరుగుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సాంకేతికత ఆధారంగా వీటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను గుర్తించి జరిమానాలు వెంటనే విధించేలా చూడాలని అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అమృత్ పథకం ద్వారా త్రాగు నీటి సరఫరా పనులు, ఎస్.టీ.పి. నిర్మాణం , ఖమ్మం ఖిల్లాకు రోప్ వే వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని,అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

బడ్జెట్ 2026-27 అంచనాలను సభకు నగరపాలక సంస్థ పరిపాలన అధికారి సిహెచ్.శ్రీనివాస్ వివరించారు.పన్నుల వసూలు క్రింద 50.43 కోట్లు,పన్నేతర వసూల ద్వారా 96.94 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ ల ద్వారా 7.90 కోట్లు, మొత్తంగా 104.84 కోట్ల ఆదాయ అంచనా ఉందన్నారు.

ఖర్చుల క్రింద చార్జ్డ్ ఖర్చులు 63.44 కోట్లు, నిర్వహణ ఖర్చులు 18.03 కోట్లు, విలీన గ్రామాలు, పబ్లిక్ ఏమినిటెన్స్, వార్డ్ బడ్జెట్ క్రింద 16.01 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ లు, రుణాల క్రింద 7.90 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ క్రింద 91.02 కోట్లు గా అంచనా వేశారు.సాధారణ కౌన్సిల్ సమావేశంలో 4రూ. 74.09 కోట్లకు సంబంధించి 22 అంశాలను కౌన్సిల్ ఆమోదం కొరకు నగరపాలక సంస్థ మేనేజర్ జి. శ్రీనివాసరావు సమర్పించారు. ఇందులో 984 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, 20 మంది డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వేతనములు మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు ఇద్దరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం మంజూరుకు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్స్ వేతనాలు మంజూరుకు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ గౌరవ వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు,ఒక తహసీల్దార్ సేవలు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై వినియోగించుకొనుటకు,పారిశుద్ధ్య, మల్టిపర్పస్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ప్రస్తుత వేతనానికి అదనంగా చెల్లించుటకు,విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు మల్లెపాక శివకుమార్ కుటుంబానికి పరిహారం క్రింద 2 లక్షలు చెల్లింపులు ఉన్నాయి.

సమావేశంలో కార్పొరేటర్లు తీగల వంతెన నిర్మాణం ద్వారా షాపులు కోల్పోయిన అభ్యర్థులకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ పథకాల శంకుస్థాపన,ప్రారంభోత్సవాలకు ప్రతిపక్ష కార్పొరేటర్లను పిలవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వారి విడతల వారి విచారణ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు.నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని, జిపిఎస్ ద్వారా పన్నుల అసెస్మెంట్ చేయాలని అన్నారు. పబ్లిక్ తాయిలెట్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు.

సిసి రోడ్ల నిర్మాణం తర్వాత సైడ్ మట్టి పనులు చేయట్లేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, సదరు కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలన్నారు. కరంట్ పోల్ వేసేప్పుడు సమాచారం ఇవ్వాలని,సంబంధిత అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. నగరంలో పెయిడ్ పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు.

తమ తమ డివిజన్లలో సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తెచ్చారు.త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,కార్పొరేటర్లు,మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పులిగుండాల ప్రాజెక్టు నీటి విడుదలకు మంత్రి తుమ్మల ఆదేశం

(మొదటి పేజీ తరువాయి...)

తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన మంత్రి,ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి సుమారు 1000 ఎకరాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంత్రి తుమ్మల ప్రాజెక్టు పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటి విడుదలలో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను గుర్తించి, రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల సమన్వయంతో వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీ.ఎఫ్.ఓ సిద్ధార్థ్ తో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. సాగునీటి విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని, రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి విడుదలను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పరిస్థితి అత్యవసరంగా ఉన్నందున ఫీల్డ్ స్థాయిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి తుమ్మల తెలిపారు.ప్రతి రైతుకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పులిగుండాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించనుందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి నీటి విడుదల ప్రక్రియను ప్రారంభిస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఏప్రిల్ నుంచి జూన్ - 2026 వరకు గల 3 నెలల రేషన్ ను ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. మూడు నెలల రేషన్ సరఫరాకు సంబంధించి 12 బఫర్ గోదాములకు 12 మంది జిపిఓ లను ఇంచార్జి లుగా నియమించడం జరిగిందని, 3 నెలల రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు వీలుగా రేషన్ షాపుల వారీగా స్టాక్ పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు.బఫర్ గోడౌన్ నుంచి స్టేజి 1 ద్వారా ఎం.ఎల్.ఎస్. పాయింట్ లకు రేషన్ సరఫరా సకాలంలో పంపిణీ చేయాలని, మన జిల్లా అవసరాలకు 25 వేల మెట్రిక్ టన్నులు, ఇతర జిల్లాల కోసం పంపిణీ చేసే బియ్యం క్వాలిటీ కూడా సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు.బియ్యం పంపిణీ ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని అన్నారు.ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు కూడా ఉదయం 9 గంటలకు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హమాలీలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత,ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి, స్టేజి 1 కాంట్రాక్టర్, గోడౌన్ ఇంచార్జి లు, జిపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ లో వ్యవసాయ పనిముట్లు పంపిణీ



**చింతకాని మార్చి 18 ప్రజా జ్యోతి** చింతకాని మండలంలో మండల వ్యవసాయ అధికారి మనన అధ్యక్షతన వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని చింతకాని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు హాజరై లబ్ధిదారులకు యాంత్రీకరణ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. నాటి వైయస్ ఆర్ ప్రారంభించిన వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని నేటి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని అన్నారు . యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ పనులు వేగంగా పూర్తవడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని. చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని రైతుసోదరులు ఈ అవకాశాని వినియోగించుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ కొప్పుల గోవిందరావు, ఎఇఓ లు ఆయేషా, కళ్యాణి, తేజ, కార్తీక్, తహియా మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## కనుమరుగవుతున్న పల్లె సిరి.. రావి చెట్టును కాపాడుకుందాం!

♦ **గ్రామ పంచాయతీల్లో రావి చెట్ల పెంపకం అనివార్యం – పర్యావరణ వేత్తల విన్నపం**



ఒకప్పుడు పల్లెటూరి జీవనశైలికి, సంస్కృతికి రావి చెట్టు ఒక నిలువు టద్దం. గ్రామం నడిబొడ్డున, పంచాయతీ సెంటర్లలో విశాలంగా విస్తరించిన రావి చెట్టు నీడలో గ్రామ పెద్దలు కూర్చుని 'రచ్చబండ' కార్యక్రమాలు నిర్వహించేవారు. వివాదాల పరిష్కారానికైనా, ఊరి బాగోగుల చర్చకైనా ఆ చెట్టే వేదికయ్యేది. కానీ, మారుతున్న కాలంతో పాటు ఆధునికత పేరుతో పల్లెల్లో ఈ రావి చెట్లు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఇది పర్యావరణానికే కాకుండా మన ఆరోగ్యానికి కూడా పెద్ద ముప్పుగా పరిణమిస్తోంది.

**››› అధికారుల నిర్లక్ష్యం - అంతరిస్తున్న వృక్ష సంపద**

గతంలో ప్రతి గ్రామంలో రావి చెట్టు ఉండటం వల్ల బాటసారులు,గ్రామస్తులు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేవారు.నేడు సిమెంటు కట్టడాలు పెరిగిపోవడంతో పాత రావి చెట్లను నరికివేస్తున్నారు. కొత్తగా చెట్లను నాటే క్రమంలో అధికారులు కేవలం అలంకారప్రాయమైన మొక్కలకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప,మన సంప్రదాయ వృక్షాలైన రావి,వేప వంటి వాటిని విస్మరిస్తున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయ ఆవరణల్లో రావి చెట్లను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**››› ఆరోగ్య ప్రదాయిని.. రావి చెట్టు**

రావి చెట్టు కేవలం నీడను మాత్రమే ఇవ్వదు, అది ఒక 'ఆక్సిజన్ బ్యాంక్'. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం:

**ప్రాణవాయువు:** మొక్కల్లో రాత్రిపూట కూడా ఆక్సిజన్ విడుదల చేసే అరుదైన గుణం రావి చెట్టుకు ఉంది. ఇది ఊపిరితిత్తుల వ్యాధులను అరికట్టడంలో దోహదపడుతుంది.

**ఔషధ గుణాలు:** రావి ఆకులు,బెరడు, పండ్లు ఆయుర్వేద మందుల తయారీలో కీలకం. చర్మ వ్యాధులు, జీర్ణక్రియ సమస్యలు మరియు ఒత్తిడిని తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది.పర్యావరణ సమతుల్యత కాలుష్యాన్ని పీల్చుకోవడంలో ఈ చెట్టు సిద్ధహస్తురాలు.పంచాయతీ కార్యాలయాల్లో విధిగా నాటాలి. గ్రామ పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రావి చెట్టును తప్పనిసరిగా నాటాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో, స్మశాన వాటికల్లో మరియు రోడ్ల పక్కన విశాలమైన ప్రదేశాలలో ఈ చెట్లను పెంచాలి .మన పూర్వీకులు రావి చెట్టును దైవంగా భావించి పూజించడమే కాకుండా, దాన్ని సామాజిక కేంద్రంగా మలిచారు.ఆ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై, ముఖ్యం గా అధికారులపై ఉంది. రాబోయే వర్షాకాలం నాటికి ప్రతి గ్రామం లో కనీసం పది రావి మొక్కలను నాటి, వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మన ఆరోగ్యం కోసమైనా, భావితరాల మనుగడ కోసమైనా రావి చెట్టును నాటడం నేటి తక్షణ కర్తవ్యం

– ఖమ్మం ప్రజా జ్యోతి పత్రిక జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్

# పేద ముస్లిం మహిళలకు మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ

- **బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్**



**ఖమ్మం.18. ప్రజా జ్యోతి** రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 21వ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు మరియు మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అలాగే మదర్సా మజిద్ లకి ఇఫ్తార్ కొరకు ఆర్థిక సహాయం కూడా అందిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ,కార్పొరేటర్ మక్బుల్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు "షాదీ ముబారక్" పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు.మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు మరియు ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం,స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షకీనా గారు, డా"ఖిజర్, యూత్ నాయకులు వెంకట్, మహిళా విభాగం లక్ష్మి, సల్మా, రహిమా, ఫాతిమా, రెహనా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ






**మధిర ప్రజా జ్యోతి** మధిర రైతు వేదికలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రోటవేటర్లు మరియు పవర్ స్ప్రేయర్లు బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా మధిర ఏ డి ఏ విజయచంద్ర మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం దాదాపు పది సంవత్సరాల తర్వాత ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు దీనిలో భాగంగా చిన్న సన్న కారు రైతులకు 50% సబ్సిడీ మీద పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తున్నం అని ఆయన చెప్పారు. మధిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. దానిలో భాగంగానే వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని మరల పునరుద్ధించారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి , మడుపల్లి కౌన్సిలర్ శీలం నర్సి రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు వంశీ మధిర మండల వ్యవసాయ అధికారి, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ప్రదర్శన,ధర్నా




**వేంసూరు,మార్చి18(ప్రజాజ్యోతి ):** గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలకు నేరుగా ప్రభుత్వమే నిధులు కేటాయించాలని,ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,మంగళవారం హైదరాబాద్ లో,రాష్ట్రవ్యాప్తంగా జిపి కార్మికులను,సీఐటీయూ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఖమ్మంజిల్లా వేంసూరు లో బుదవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల జిపి వర్కర్స్ మధ్యాహ్నం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు.అనంతరం ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ధర్నా చేసి వినతిపత్రాన్ని తహశీల్దార్ మాణిక్ రావు కు ఇచ్చారు.మాణిక్ రావు స్పందిస్తూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని పంపుతామని తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న సీఐటీయూ మండల కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ పనిలో ఉన్నవారందరిని రాజకీయాలకతీతంగా పర్మినెంట్ చేయాలని,గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని,భీమా సౌకర్యం కల్పించి భీమా సొమ్ము ప్రభుత్వమే చెల్లించాలని,యూనిఫాం ఇవ్వాలని,అర్హులైన గుమస్తాలను,కార్మికులను జూనియర్ కార్యదర్శులుగా,బిల్లు కలక్టర్ లుగా,నాల్గోతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ శాంతియుతంగా హైదరాబాద్ లో ధర్నా చేస్తుంటే అనుమతి ఇచ్చి తిరిగి అర్ధరాత్రి రద్దు చేసి కార్మికోద్యమాలను అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూడడం దుర్మార్గమని తెలిపారు. ఇలాగే ఇందిరా పార్క్ లో ధర్నాలు నిషేధం చేసిన గత పాలకులు శంకరిగిరిమాన్యాలు పట్టి ఇంటికి పోయారని గుర్తు చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పల్లెల్లో ప్రజారోగ్యాన్ని కాపాడే దానికి సేవ చేస్తున్న జిపి కార్మికులను మోసం చేయడం తగదని హెచ్చరించారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే యూనియన్ రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో: జిపి కార్మికులు చాట్ల దుర్గారావు,అప్పారావు,శేషగిరి, దైద సుధాకర్, రమేష్,విజయభాస్కర్, రావూరి పుల్లయ్య,రామదాసు,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు లో సైబర్ మోసం రూ. 1,24,990 దోపిడి

**కల్లూరు మార్చి 18 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో బుధవారం గుర్తుతెలియని ఫోన్ నెంబర్ నుంచి వాట్సప్ వీడియో కాల్ ద్వారా అపరిచిత వ్యక్తి కల్లూరుకు చెందిన గోపోజి ప్రసాద్ కు ఉదయం 11 గంటల సమయంలో ఎస్బిఐ ఎల్ఐసి పాలసీ మెయిన్ బ్రాంచ్ ముంబై నుంచి చేస్తున్నామని చెప్పి బ్యాంకు ఖాతా నుండి 1,24,990 రూపాయలు కాజే చేయడం జరిగింది. బాధితుడు ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్ శాఖ సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం స్థలం పరిశీలించిన తహశీల్దార్



**కల్లూరు మార్చి 18 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో నూతన నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలను కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు బుధవారం పరిశీలించారు. వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రక్కన 419 సర్వే నెంబరు గల ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన భూమిని సర్వే నిర్వహించి పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని తహశీల్దార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ఏఈ, జిపిఓ సురేష్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠధామానికి సకల సౌకర్యాలు కల్పిస్తా... డాక్టర్ మట్టా



**సత్తుపల్లి మార్చి18(ప్రజా జ్యోతి)** పట్టణ శివారులోని వైకుంఠధామంను,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైకుంఠధామం లో గల పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. వైకుంఠధానానికి మట్టి ఏర్పాటు చేసి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సౌకర్యాలు ఏర్పాటు చేపిస్తానని అన్నారు. పనులు ఎలా చేయాలి,అనే విషయాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహ కు పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# కార్మికులకు అండగా నిలబడితేనే గుర్తింపు

- **మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**



**మధిర ప్రజా జ్యోతి** పారిశుధ్య నిర్వహణలో కార్మికుల సేవలను ప్రజలు గుర్తిస్తున్నారు అని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. బుధ వారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ లు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మధిర మున్సిపల్ కార్మికులకు కుల మతాలకు అతీతంగా రంజాన్ కానుకను (తొఫా) చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనధని కుమార్,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ చేతుల మీదుగా కార్మికులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,ఒక ఇల్లు పరిశుభ్రంగా సుభిక్షంగా ఉండాలంటే,ఆ ఇంటి మహిళ ఉదయం,సాయంత్రం ఇంటిని శుభ్రపరుస్తూ, వస్తువును క్రమ పద్ధతిలో అమర్చుకోవాల్సి ఉంటుంది,మధిర మున్సిపాలిటీ అనే ఇంత పెద్ద ఇంటిని శుభ్రంగా ఉంచాలి అంటే అది ఒక్క పారిశుద్ధ్య కార్మికులతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఒక ఇంటికి మహిళా ఎంత ముఖ్యమో, మున్సిపాలిటీ కి కార్మికులు అంతే ముఖ్యం అన్నారు.కార్మికుల లేకపోతే నగరాలు,పట్టణాలు చెత్తా చెదారంతో నిండిపోయి, ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది అని తెలిపారు.అలాంటి కార్మికులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని ఆ దిశగానే ముస్లిం ఐక్య సంఘం పెద్దలు ముజాహిద్,హుస్సేన్ లు ఆలోచన చేసి రంజాన్ పండుగ కానుకలు అందించడం అభినందనీయమని అన్నారు.ఐక్య సంఘం అందించిన తోఫాని కార్మికులు గౌరవ మర్యాదలకు ఇచ్చిన కానుకగా భావించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ రసీదున్, ముస్లిం ఐక్య సంఘం పట్టణ అధ్యక్షులు సయ్యద్ రసీదు,మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

- అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు
- భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగింది.టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణం జర్నలిస్టుల గౌరవానికి ప్రతీకగా నిలిచింది.చిత్రపటాల ఆవిష్కరణ అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అపారమని,ప్రజాస్వామ్య పరిరక్షణలో విలేకరులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. తొలి తరం జర్నలిస్టులు ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా సమాజ హితం కోసం పనిచేసిన త్యాగధనులని కొనియాడారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు వారి హక్కులేనని, వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, అంతోటి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, యూనియన్ లను సమన్వయం చేస్తూ ప్రెస్ క్లబ్ ప్రతిష్టను పెంచుతున్న తీరు అభినందనీయం అని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ, ప్రెస్ క్లబ్ వార్షికోత్సవం, మహిళా దినోత్సవ కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రెస్ క్లబ్ ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ ప్రెస్ క్లబ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత, అత్యంత ఘనంగాప్రెస్ క్లబ్ 24 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామని,సీనియర్ పాత్రికేయులు మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం, ఈ రోజు ప్రఖ్యాత జర్నలిస్టుల చిత్రపటాలతో ప్రెస్ క్లబ్ కు వన్నె తెచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్.హెచ్ 2843 జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్,టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త,కుంభం రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి, టీబీజేఏ నగర అధ్యక్షుడు వి.ఆర్.ఎమ్.వెంకట్, కప్పల మధు, మొగిలి నాగేశ్వరరావు, నల్లా రాకేష్,వెలిగొండ వెంకట్, ఓరుగంటి కిరణ్, షేక్ మీరా, ఎర్ర రాజేంద్రప్రసాద్, చల్లగొండ సతీష్,కందరబోయిన నాగకృష్ణ,పాగ యోనా,వేములకొండ రమేష్,మామిడాల వీరబాబు, యేలిశెట్టి రామకృష్ణ, గరిపెల్లి మహేష్,పోయిలబోయిన శ్రీను,వంగ పవన్ గౌడ్, లింగాల రామ్మూర్తి గౌడ్,మద్దెల చెన్నప్ప,చిన్నంశెట్టి రాంబాబు,తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిసులు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## జాయింట్ కలెక్టర్ ను కలిసిన నేషనల్ హైవే భూమి నిర్వాసితులు



**కారేపల్లి, మార్చి 18, ప్రజా జ్యోతి:** హైదరాబాద్ వలిగొండ నుండి కొత్తగూడెం వరకు మంజూరి అయినా జాతీయ రహదారి రోడ్ నెంబర్ 930p భూసేకరణలో భాగంగా సింగరేణి మండలం పోలంపల్లి నుండి టేకులగూడెం వరకు భూసేకరణ మొదలుపెట్టినారు.ఎకరం భూమికి 11 లక్షలు మాత్రమే ధరను నిర్ణయించినారు, వాస్తవానికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారము ఒక ఎకరం 30 లక్షలు పలుకుతున్న భూములను బలవంతంగా ప్రభుత్వం వారు రైతులకు 11 లక్షలు ఇచ్చి తీసుకోవడం వలన పేద గిరిజనులు అన్యాయం అవుతున్నారు. ఈ విషయమై పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత, మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ఆర్టీవో, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలసి రైతులకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చినారు, స్పందించిన కలెక్టర్ రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినారు, రైతులు మల్చూర్ సుదీప్ సోమల, రాందాస్, జరపల వీరన్న, రమేష్, రాజేష్, దేవా, పులి వీరన్న, లాల్ సింగ్, భద్రు దేవులాల్, వీరు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో



**కల్లూరు మార్చి 18 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి కల్లూరు మండలం కేంద్రంలో ముగ్గు వెంకటాపురం గ్రామంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్పంచ్ వడ్లమూడి బేబీ లక్ష్మీ స్వరాజ్యం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియను మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి డి. చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ పనుల్లో ఎంపీడీవో పరిశీలించే సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు వాడుకునే మురుగునీరు మరియు వర్షాకాలంలో నీరు నిలవకుండా గ్రామ అంతర్గత రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలో పూడిక తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంజయ్య, సిబ్బంది, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నానాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమే మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎంపీవో, కార్యదర్శి

**కారేపల్లి, మార్చి 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల జా మే మసీద్ లో బుధవారం రోజా అనంతరం సింగరేణి మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, సింగరేణి గ్రామపంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహూరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో వివిధ రకాల పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా సూక్తులను ప్రతి ఒక్కరము పాటించినచో మానవ మనుగడకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందరము సోదర భావంతో మెలగాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదర టోనీ( వీర ప్రతాప్) జామ జామే మసీద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యాయులు షేక్ షఫీ, షేక్ అబ్దుల్, మతిన్, యాకూబ్ పాషా, షేక్ జహీర్, షేక్ జావిద్, మహమ్మద్ రెహమాన్, ఫిరోజ్( బూది) షేక్ రియాజ్, షేకు జాఫర్, మహబూబ్ పాషా, షేక్ యాకూబ్, ఇస్మాయిల్, అతిక్, ఎండి బాబు, మత పెద్దలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపిఓ



**కారేపల్లి, మార్చి 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రావోజి తండ గ్రామపంచాయతీ రికార్డులును బుధవారం సింగరేణి మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ తనికి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఉండాలని, వసూలు చేసిన పన్ను లు ట్రెజరీ నందు జమ చేయాలని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ, ట్రాక్టర్ ఇన్సూరెన్స్, రెన్యువల్ చేసిన, ఇన్సూరెన్స్ పత్రాలు, ట్రాక్టర్ డ్రైవర్ కు ఇవ్వడం జరిగింది. ట్రాక్టర్ కుసంబంధించిన అన్ని పత్రాలు, ఉంచుకోవాలని, ట్రాక్టర్ పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, ట్రాక్టర్ డ్రైవర్ కు చెప్పటం జరిగింది. 99 రోజుల ప్రణాళిక రికార్డులు, ఆఫ్టర్ బిఫోర్ తయారు చేసి ఉంచుకోవాలని పంచాయతీ సెక్రెటరీ కె అనిల్ కుమార్ కి సూచించారు . ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బి. బాలు, గారుపంచాయతీ కార్యదర్శి, ఎంపీడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- యుటిఎఫ్ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు
- నంద్రు వెంకటేశ్వరరావు (ఎన్.వి)




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**

సమగ్ర శిక్ష అభియాన్,కెజిబివి, యుఆర్ఎస్ లో పనిచేస్తున్న బోధన,బోధనేతర సిబ్బంది,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 20 న నిర్వహించబోతున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ఎర్రుపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వరరావు కోరారు. బాలికల కోసం నిర్వహిస్తున్న కెజిబివిలు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నా వేతనాలు అరకొరగానే ఉన్నాయని,గతంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా రెండు,మూడు సమస్యలు మాత్రమే పరిష్కారం అయ్యాయని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపకపోగా గత సంవత్సరం 29 రోజులు సమ్మె చేసిన సమయంలో ఉపము ఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో జరిగిన చర్చల సందర్భంగా అంగీకరించిన డిమాండ్లు కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని,మినిమం బేసిక్ పే లేకుండా శ్రమదోపిడికీ గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న సిఆర్టీలు,సిఆర్పీలు,ఎంఐ ఎస్,కంప్యూటర్ ఆపరేట ర్లు, ఐఈఆర్పి, పిటిఐ లకు మినిమం బేసిక్ పే అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పి స్తూ,ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని ఈ అసెంబ్లీ స మావేశాలల్లోనే ఈ మేరకు సహేతుకమైన నిర్ణయం తీసుకుని పార్లమెంట్ కు సమర్పించే సమగ్ర విద్య నివేదిక లోనే బేసిక్ పే నిర్ణయం తీసుకుని అమలు చేయడం కోసం మార్చి 20న ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూతో ఫాకిట్ల పంపిణీ

- రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మం డలంలోని పాత లింగాల గ్రామపంచాయతీలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభు త్వం రంజాన్ పర్వదినం సందర్భంగా అందిస్తున్న తోఫా కిట్లను శ్రీరామ రెడ్డి గోపాల్ రెడ్డి గారు చేతులు మీదుగా పాత లింగాల గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత లింగాల స ర్పంచ్ కిన్నెర సుజాత గారు మైనారిటీ మండల అధ్యక్షులు ఇమామ్ గారు గ్రా మ నాయకులు వార్డు మెంబర్స్ ఈ కా ర్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు తోపాకిట్లను అందజేయడం జరిగింది